గ్రామాల అభివృద్ధే ధ్యేయం

• ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల • ఫకీర్‌కొండాపూర్‌లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

హైమాస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఇబ్రహీంపట్నం, జనవరి 10: గ్రామాల అభివృద్ధే ధ్యేయమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్‌కొండాపూర్ గ్రామంలో రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి నిధులు రూ.లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సమస్యలుంటే నేరుగా తనను కలవాలని, పరిష్కరిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుంటి లక్ష్మి-దేవయ్య, నాయకులు భూమేశ్, సున్నం సత్యం, లక్‌పతిరెడ్డి, మల్లయ్య, నర్సయ్య, సుదర్శన్, గంగారాం, జాజాల జగన్‌రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: పట్టణంలోని మానస స్కూల్‌లో చిన్నారులకు బోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

వెల్గటూర్: గుల్లకోట ప్రభుత్వ పాఠశాలలో సంప్రదాయ వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉపాధ్యాయులు

విద్యా సంస్థల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల/మెట్‌పల్లి/జగిత్యాల రూరల్/కోరుట్ల/ కోరుట్లరూరల్/సారంగాపూర్/వెల్గటూర్/ మారుతీనగర్/ మల్యాల/కొడిమ్యాల/ మెట్‌పల్లిరూరల్ / ఇబ్రహీంపట్నం/ మేడిపల్లి/కథలాపూర్, జనవరి 10: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్, జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట ప్రాథమిక పాఠశాల, కండ్లపల్లి మోడల్ స్కూల్, సారంగాపూర్, బీర్‌పూర్, వెల్గటూర్, ఎండపల్లి, కొడిమ్యాల, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి, కోరుట్ల, మెట్‌పల్లి రూరల్ మండలాలతో పాటు మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాలల ఆవరణను రంగవళ్లులు, పూలతో అందంగా అలంకరించారు. బొమ్మల కొలువు, కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మానస పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, మౌనికరావు, ప్రిన్సిపాల్ రజితరావు, గుల్లపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీవాణి, గంగారెడ్డి, ఉపాధ్యాయులు తేజశ్విణి, శ్రీనివాస్, కండ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

మల్యాల, జనవరి 10: సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలోని ఎన్‌ఎస్‌వీ (అల్ఫోర్స్) పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే బోగి భాగ్యాలతో పాటు పాడిపంటలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి, జనవరి 10: ఎరుకుల హక్కుల పోరాట సమితి మెట్‌పల్లి డివిజన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంగడి ధనుంజయ్, గౌరవాధ్యక్షుడిగా పెద్ద పోశయ్య, ఉపాధ్యక్షులుగా లోకిని కిష్టయ్య, అంగడి జంపయ్య, మహేశ్, ప్రధాన కార్యదర్శిగా కండ్లి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా లోకిని రవీందర్, కోశాధికారిగా పాలకుర్తి లింగయ్య, ప్రచార కార్యదర్శిగా లోకిని సునీత్, కార్యవర్గ సభ్యులుగా దశరథం, ప్రసాద్, గంగారాం, కుమార్, రవీందర్, గంగపోచయ్య, భూమయ్య, ముఖ్యసలహాదారుగా అంగడి పురుషోత్తం ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు మానుపాటి రవిశ్రీనివాస్, బిజిలి శ్రీనివాస్ ప్రకటించారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

మెట్‌పల్లి, జనవరి 10: సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు గాలిపటాలు ఎగురవేసేందుకు చైనా మాంజా విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ నిరంజన్‌రెడ్డి దుకాణాదారులకు సూచించారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కిరాణా షాపులు, ఇతర దుకాణాల్లో చైనా మాంజా విక్రయిస్తే కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే, సంక్రాంతి సెలవుల్లో పట్టణాల నుంచి ఇంటికి వచ్చే పిల్లలకు వాహనం ఇవ్వడం గాని, వాహనం నడపకుండా చూడాలన్నారు. మైనర్లు వాహనం నడుపుతూ పోలీసు తనిఖీల్లో పట్టుబడిన, రోడ్డు ప్రమాదాలకు కారణమైనా వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వేతన బకాయిలు చెల్లించాలి

జగిత్యాల, జనవరి 10: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డీపీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పులి మల్లేశం, జిల్లా నాయకులు వెంకటా చారి, నాయకులు రడపాక శంకరయ్య, బేర సంతోష్, రాజశేఖర్, హనుమయ్య, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

భార్యపై దాడి చేసిన భర్తకు జైలు

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 10: భార్యపై దాడి చేసి గాయపరిచిన భర్తకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ జిల్లా మెజిస్ట్రేట్ శ్రీనిజ కోహీర్‌కర్ శుక్రవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ధరూర్ గ్రామానికి చెందిన అలిశెట్టి గంగజల-అంజయ్య దంపతులు. గంగజల చెల్లె అయిన గంగరాజును సైతం అంజయ్య వివాహం చేసుకున్నాడు. అంజయ్య తన తల్లిదండ్రులకు చెందిన నాలుగెకరాల భూమి విక్రయించాడు. భూమి అమ్మగా వచ్చిన డబ్బులు ఇవ్వమని మొదటి భార్య గంగజల అడుగగా, కోపోద్రిక్తుడైన అంజయ్య 2021 సెప్టెంబర్ 7న బండరాయితో కొట్టి గాయపర్చాడు. గంగజల ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ జరిపారు. పోలీసులు సాక్షులను కోర్టులో హాజరుపరుచగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు అంజయ్యకు ఆరు నెలల జైలు శిక్ష, రూ. 200 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలి

జగిత్యాల, జనవరి 10: మహిళలు మానసికంగా దృఢంగా ఉండాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ ప్రసాద్ పేర్కొన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయాల సమూహం వద్ద ప్రభుత్వ మహిళా ఉద్యోగినులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, సీడీపీవోలు, సూపర్ వైజర్లు, టీఎన్జీవో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

• అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

పెగడపల్లి, జనవరి 10: ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటూ, ఉద్యోగాల భర్తీ కోసం పోరాడుతానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టభద్రులు, మద్దతుదారులతో కలిసి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే, స్థానిక శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాల భర్తీ కోసం నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తానని, కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వీఎన్ఆర్ టీం సభ్యులు వూట్కూరి రవీందర్‌రెడ్డి, ముదుగంటి గోలి రాజశేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రుషికేశ్, అరుణ, వాణి, గోపి, రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల టవర్ సర్కిల్/మల్యాల/ కోరుట్ల/ ఇబ్రహీంపట్నం, జనవరి 10: జగిత్యాల మండలం చల్‌గల్, మోరపల్లి, చర్లపల్లి, మోతే, వెల్దుర్తి, గొల్లపల్లితో పాటు పట్టణంలోని జంబిగద్దె, మహాలక్ష్మీనగర్, బుక్కవాడ, బైపాస్ రోడ్ ప్రాంతాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, టీఆర్‌నగర్, ధరూర్, నర్సింగాపూర్, వంజరిపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. పట్టణంలోని తులసీనగర్, ఇస్లాంపుర, గాంధీనగర్, ఇంద్రనగర్, నిజామాబాద్ రోడ్, ఖిల్లగడ్డ, తీన్‌ఖని, రహ్మత్‌పుర, దగ్గులమ్మ ఏరియా, ప్యారబై స్ట్రీట్, ఈద్గా, తెనుగువాడ, ఉప్పరిపేట, గీత విద్యాలయం, బీట్ బజార్, వాణీనగర్, హౌసింగ్ బోర్డు, శ్రీనగర్‌కాలనీ, రాజేశుని గుట్ట, ఎలుకబావి ఏరియా, పాత బస్టాండ్, విద్యానగర్, ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డు, రాజీవ్ చౌక్, ధర్మపురి బైపాస్ రోడ్డు, గాయత్రి ఆలయ ప్రాంతం, గొల్లపల్లి రోడ్, తాతమ్మ గుడి ప్రాంతం, విజయపురి, దయాల్ నగర్, బైపాస్ రోడ్, సీతారాంనగర్ కాలనీ, శంకులపల్లి, బీరయ్య గుడి ప్రాంతం, కొత్తవాడ, హనుమాన్ వాడ, గంజ్ స్ట్రీట్, టవర్ సర్కిల్, ఖాజీపురా, ఉస్మాన్‌పురా, హజారీ వీధి, సుతారిపేట్, వంజరివాడ, లడ్డు ఖాజా చౌరస్తా, శివవీధి, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా, విద్యానగర్, మిషన్ కాంపౌండ్, బ్రాహ్మణవాడ, సివిల్ ఆసుపత్రి, తహసీల్ చౌరస్తా, తిప్పన్నపేట్, గోపాల్‌రావుపేట, పెర్కపల్లి, రాంబజార్, పురాణిపేట, ఎల్జీ రాం లాడ్జీ ఏరియా, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణానగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాకా సంది, సాయిరాంనగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేశ్ టెంపుల్ ఏరియా, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్ ఏరియాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఎండీ రహీం, రాజిరెడ్డి తెలిపారు. మల్యాల మండలం మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాల, మద్దుట్ల, రామన్నపేట, గొర్రెగుండం గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈఈలు దయానంద్, ఆకునూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కోరుట్ల పట్టణంలోని అన్ని ప్రాంతాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్యాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం రాజేశ్వరరావుపేట, సత్తక్కపల్లె, చెర్లకొండాపూర్, ఎర్రాపూర్, మేడిపల్లి గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదని ట్రాన్స్‌కో ఏఈ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

మల్యాల: కొండగట్టు అంజన్న ఆలయంలో ఉత్సవమూర్తులకు పూజలు చేస్తున్న ఆలయ అనువంశీక అర్చకులు

వైభవంగా ముక్కోటి ఏకాదశి

ధర్మపురి: లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద మొక్కు తున్న మాజీ మంత్రి ఈశ్వర్

ధర్మపురి/మల్యాల/సారంగాపూర్/మేడిపల్లి/ మారుతీనగర్/కథలాపూర్/కోరుట్లరూరల్/ఇబ్రహీంపట్నం/పెగడపల్లి/జగిత్యాల టౌన్/మల్లాపూర్/ కొడిమ్యాల/మెట్‌పల్లిరూరల్, జనవరి 10: జిల్లాలోని వైష్ణవాలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి వారలను దర్శించుకున్నారు. కాగా, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ వంశీకృష్ణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ సత్యప్రసాద్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, ఎస్పీ అశోక్‌కుమార్, డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారలను దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా డీఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు ఉదయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, శ్వేత, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే, కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో ఆలయ అధికారులు, అనువంశీక అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తర ద్వారం వద్ద ఆలయ ఉపకార్యనిర్వహణాధికారి వైరాగ్యం అంజయ్య సారథ్యంలో ఆలయ అర్చకులు వేకువజామున ప్రత్యేక పూజలు నిర్వహించి తెరిచారు. పూజల్లో ఆలయ స్థానాచార్యులు కఫీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రంగయ్య, జితేంద్రప్రసాద్, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవ స్వామి, అర్చకులు శ్రీకాంత్, అరున్, లక్ష్మణ్, వేదపండితులు పెద్దన్నశర్మ, రాజేశ్వర్‌శర్మ, ఆలయ పర్యవేక్షకులు సునీల్, హరిహరనాథ్, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు అశోక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని కోదండరామాలయం, చెన్నకేశవాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల, మల్లాపూర్, సారంగాపూర్, బీర్‌పూర్, మేడిపల్లి, కథలాపూర్, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, పెగడపల్లి, కొడిమ్యాల, మెట్‌పల్లి, మండలాల్లోని వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

కథలాపూర్, జనవరి 10: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పార్టీ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేదిలేదని, తెలంగాణ ప్రజల తరఫున పోరాటం చేస్తామని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపురెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, వైఫల్యాలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు పక్కాగా అమలు చేసేంత వరకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సారధ్యంలో పోరాటం చేస్తామన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికే ఫార్ములా ఈ కారు రేస్‌ను మాజీ మంత్రి కేటీఆర్ ఇక్కడకు తీసుకు వచ్చారన్నారు. బీఆర్‌ఎస్ నేతలపై కక్ష సాధింపులకు పాల్పడితే ఊరుకునేదిలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలిస్తున్నదని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, వినోద్‌రావు, కల్లెడ శంకర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

మేడిపల్లి, జనవరి 10: మేడిపల్లిలో మండల స్థాయి క్రికెట్ టోర్నీని శుక్రవారం ఎస్ఐ శ్యామ్‌రాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, నిర్వాహకులు చేపూరి నాగరాజు మర్రిపెల్లి రాజాగౌడ్, బండారి రమేశ్, లింగారెడ్డి, నరేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జగిత్యాల టౌన్/కొడిమ్యాల/ మల్యాల, జనవరి 10: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఇంటర్మీడియట్ బోర్డ్ అకాడమిక్ జాయింట్ సెక్రటరీ వసుంధరదేవి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆమె డీఐఈవో బొప్పరాతి నారాయణతో కలిసి జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో పాటు మల్యాల, కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమై, మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా.. లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఇప్పటి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ఆమె వెంట ప్రిన్సిపాళ్లు నాగభూషణం, అలియా మక్సూద్, శివరామకృష్ణ, వేణు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయవాడలో గంభీర్‌పూర్ వాసి మృతి

కథలాపూర్, జనవరి 10: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన గుంటుక పరశురాం(58) విజయవాడ కనకదుర్గా ఆలయం వద్ద గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పరశురాం మహారాష్ట్రలోని ముంబైలో వ్యాపారం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. కాగా, ఇటీవల గంభీర్‌పూర్‌లో తన మిత్రుడి ఇంట్లో జరిగిన శుభకార్యానికి కుటుంబసభ్యులతో కలిసి వచ్చారు. ఈనెల 9న పరశురాం తన ఇద్దరు కొడుకులతో కలిసి విజయవాడ కనకదుర్గా ఆలయానికి వెళ్లారు. శుక్రవారం ఉదయం అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. తిరిగి వస్తుండగా ఆలయ సమీపంలో పరశురాంకు గుండెపోటు రావడంతో స్పృహ తప్పి పడిపోవడంతో దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. పరశురాంకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో గంభీర్‌పూర్‌కు తీసుకువస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

విద్యార్థులకు అభినందన

వెల్గటూర్, జనవరి 10: ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ, విష్ణువర్ధన్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల, జనవరి 10: తెలంగాణ ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం శివ, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పల్లికొండ సంతోష్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ఆపరేటర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కొడిమ్యాల, జనవరి 10: దొంగలమర్రి పోలీస్ చెక్ పోస్టు సమీపంలో శుక్రవారం రాత్రి లారీ, కారు ఎదురెదురుగా ఢీకొనగా, కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వారు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటాయపల్లికి చెందిన వారుగా గుర్తించారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కాగా, ఎస్ఐ సిబ్బందితో వచ్చి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మెట్‌పల్లి, జనవరి 10: కోరుట్ల నియోజకవర్గంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తారని, కోరుట్ల పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో జరిగే జాతీయ యువజన దినోత్సవానికి హాజరవుతారని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కొడిమ్యాల, జనవరి 10: బొల్లెన్‌చెరువు గ్రామానికి చెందిన చల్లా నర్సయ్య అదృశ్యమైనట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఈ నెల 9న ఇంట్లో గొడవ జరుగగా, నర్సయ్య ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు పేర్కొన్నారు. బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

మెట్‌పల్లి, జనవరి 10: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత కోరారు. పట్టణంలోని జాతీయ రహదారిలో డివైడర్ల మధ్యలో శుక్రవారం ఆమె వన మహోత్సవంలో భాగంగా 600 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, డీఈఈ నాగేశ్వర్‌రావు, ఏఈ తిరుపతి, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్

మల్లాపూర్, జనవరి 10: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, ఎంపీడీవో శశికుమార్, ప్రిన్సిపాల్ భూమేశ్వర్, ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఆకుల తేజశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

బత్తుల ప్రదీప్

పెగడపల్లి, జనవరి 10: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా పెగడపల్లికి చెందిన బత్తుల ప్రదీప్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సారంగాపూర్ ఎంపీవోగా మహ్మద్ సలీం

సారంగాపూర్, జనవరి 10: సారంగాపూర్ మండల పంచాయతీ అధికారిగా మహ్మద్ సలీం శుక్రవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీవోగా పనిచేసిన శశికుమార్ రెడ్డి మల్లాపూర్ ఎంపీడీవోగా వెళ్లగా, కొడిమ్యాల మండలంలో పని చేస్తున్న సలీం ఇక్కడికి బదిలీపై వచ్చారు.

నాయబ్ తహసీల్దార్‌కు నోటీసు

కొడిమ్యాల, జనవరి 10: మండల నాయబ్ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను ఈనెల 18న జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో రికార్డులతో హాజరు కావాలని శుక్రవారం ఆర్డీవో నోటీసు జారీ చేశారు. చెప్యాల గ్రామానికి చెందిన అక్కపల్లి రవీందర్ గ్రామంలో 60, 61 సర్వే నంబర్లలో భూముల వివరాలు ఇవ్వాలని గతంలో కొడిమ్యాల తహసీల్ కార్యాలయంలో సహ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. మండల అధికారులు సమాచారం ఇవ్వక పోవడంతో ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోగా, పూర్తి సమాచారంతో రావాలని నాయబ్ తహసీల్దార్‌కు నోటీసు జారీ చేశారు.

జగిత్యాల పట్టణాభివృద్ధే ధ్యేయం

జగిత్యాల, జనవరి 10: జగిత్యాల పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని లింగంపేటలో బస్తీ దావఖాన, ఎస్సీ కమ్యూనిటీ హాల్, 36వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, డీఎంహెచ్‌వో ప్రమోద్, కమిషనర్ చిరంజీవి, ఈఈ లక్ష్మణ్ రావు, కౌన్సిలర్ భారతీరాజయ్య, మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్‌కుమార్, సుధాకర్, పవన్ గౌడ్, ఏఈ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అలిశెట్టి ప్రభాకర్ రచనలపై సమీక్ష

జగిత్యాల టౌన్, జనవరి 10: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ అరిగెల అశోక్‌కుమార్ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో అలిశెట్టి రచనలపై విద్యార్థులు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, తెలుగు విభాగం అధ్యక్షుడు సురేందర్, పీజీ కళాశాల సమన్వయకర్త గోవర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

జగిత్యాల, జనవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసి.. ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం అందించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

సబ్ స్టేషన్‌లో ఆధునీకరణ పనులు ప్రారంభం

కోరుట్ల, జనవరి 10: పట్టణంలోని కల్లూరు రోడ్డు విద్యుత్ సబ్ స్టేషన్ ఆధునీకరణ పనులను జిల్లా విద్యుత్ ఆపరేషన్ ఎస్ఈ సాలియా నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కోరుట్ల ఏడీఈ అంజనేయ రావు మాట్లాడుతూ, ఆర్‌అండ్‌బీ నిధులతో సబ్ స్టేషన్ 11 కేవీ ఫీడర్ చానల్‌లో బ్రేక్ అటెక్షన్, సెపరేట్ బ్రేకర్, కంట్రోలర్ రూమ్ ఎరక్షన్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈలు గంగారాం, గోపీకృష్ణ, ఏడీఈలు రాజ బ్రహ్మాచారి, ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా బరిలో నిలువాలి

కథలాపూర్, జనవరి 10: క్రీడాకారులు తమ జట్టు గెలుపే లక్ష్యంగా బరిలో నిలవాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, హెచ్‌ఎం మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గజ్జెల స్వామి, నాయకులు గణేశ్, మహేందర్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జగిత్యాల టౌన్, జనవరి 10: జిల్లా కేంద్రంలోని ఆర్‌కేడీసీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ కార్యవాహ గుండు సాయి మధుకర్ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆర్‌కేడీసీ చైర్మన్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ మునీందర్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, జోనల్ ఇన్‌చార్జి నిఖిల్, విష్ణు, నందు, సిద్ధు, మణిదీప్, రోషన్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణ కమిటీ ఏర్పాటు

సారంగాపూర్, జనవరి 10: పొగాకు ఇతర మాదక ద్రవ్యాల నివారణ చట్టం 2003 అమలు కోసం శుక్రవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో అధికారులు కమిటీ ఏర్పాటు చేసి, వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్, వైద్యాధికారి రాధ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లత, ఏపీఎం రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కారానికి జగిత్యాల వాసి ఎంపిక

జగిత్యాల రూరల్, జనవరి 10: జగిత్యాలకు చెందిన మహ్మద్ బాబు జాన్‌ను నేషనల్ ప్రీమియర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ సభ్యుడు రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో శనివారం అవార్డును ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మెట్‌పల్లి రూరల్, జనవరి 10: కోనరావుపేట శివారులో కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన కిశోర్ కొంతకాలంగా పేకాట స్థావరాన్ని నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ రెండు బృందాలుగా ఏర్పడి మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో నిర్వాహకుడితో పాటు 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 11 సెల్‌ఫోన్లు, తొమ్మిది బైక్‌లు, రూ.65,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్లతో పాటు నగదు, బైకులు, మొబైల్ ఫోన్లను కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు.

మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్, జనవరి 10: బీజేపీ మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గోపిడి శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా ఎన్నికల అధికారి కేవీఎల్ఎన్ రెడ్డి శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.